
నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 15 ఏప్రిల్ 2024 పేజీలు 8

## మహనీయుడు అంబేద్కర్

**ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ఆయన వేసిన బాటలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేద్దాం**

**: ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని రాజీవ్ చౌరస్తా లో బాబా సాహెబ్ అంబెడ్కర్ గారి 133 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మాజీ ఎంపీ సురేష్ షట్కర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబెడ్కర్ మహనియుడని మనకి ఈరోజు అందరికి సమాన హక్కులు ఉన్నాయంటే అది బాబా సాహెబ్ అంబెడ్కర్ గారి వల్లే అని అన్నారు. ఆ మహనియుడిని స్మరించుకుంటు ఆయన వేసిన బాటలో నడుస్తూ సమాజ అభివృద్ధి కి కృషి చేద్దాం అని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెహ్రూ గారి నుండి మన్మోహన్ సింగ్ గారి వరకు ప్రధానులు రాజ్యాంగ పరిరక్షణ చేస్తూ కట్టుబడి పని చేసారని ఇప్పటి ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఈ ఎంపీ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన సురేశ్ కుమార్ షేట్కార్ ని గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ శశికళ యాదవ్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్ర శేఖర్ రెడ్డి అంబేద్కర్ యువసేన యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## దేవుని మీద ఒట్టు... అబద్దాలు ఆడే నైజం నాది కాదు

- గెలిచిన నెల రోజులలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తా.
- 100 కోట్లతో పీవీఆర్ ట్రస్టును ఏర్పాటు చేస్తా.
- జూన్ లో ఫలితాలు జులైలో ట్రస్ట్.
- ట్రస్ట్ ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు.
- అభివృద్ధిలో గజ్వేల్ 50 ఏళ్ల ముందు.

**–మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి.**



జగదేవపూర్,మేజర్ న్యూస్ : దేవుని మీద ఒట్టు ..అబద్ధాలు ఆడే నైజం నాది కాదు గెలిచిన నెల రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని లేకుంటే ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి నెరవేర్చకుంటే తనను నిలదీయండి అంటూ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆదివారం రోజున జగదేవపూర్ మండల కేంద్రంలోని ఓ... ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. తాను జిల్లా కలెక్టర్గా విధులు నిర్వహించిన క్రమంలో జిల్లాలోని ప్రజలకు ఎన్ని కష్టాలు ఉన్నాయో వారికి తెలుసన్నారు .అంతేకాకుండా 11 సంవత్సరాలుగా ఐఏఎస్ గా విధులు నిర్వహించిన క్రమంలో గ్రామంలో ప్రజలు పడుతున్న బాధలు ప్రతి ఒక్కటి వారికి తెలుసు అన్నారు. కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ని 50 సంవత్సరాల ముందుకు తీసుకువెళ్లారని ఆయన కొని యాడారు తాను కలెక్టర్గా విధులు నిర్వహించిన క్రమంలో జగదేవపూర్ కి ఎన్నోసార్లు వచ్చినానని ఇప్పుడు ఆ భగవంతుని దయతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్ రావు ఆదేశాలతో మళ్లీ నాకు మెదక్ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని మీ దయతో నన్ను ఎంపీగా గెలిపిస్తే మళ్లీ మీకు సేవ చేస్తానని గెలిచిన నెల రోజులలో 100 కోట్ల రూపాయలతో ట్రస్టును ఏర్పాటు చేసి మీకు సేవ చేస్తానని అన్నారు .నాది అబద్ధాలు ఆడే నైజం కాదని అమలయ్యే వాగ్దానాలు తప్ప అమలు కాని వాగ్దానాలు ఇచ్చే నైజం కాదన్నారు జూన్ 4న ఫలితాలు జూలైలో ట్రస్ట్ ఏర్పాటు చేసుకుందామన్నారు. ఈ ట్రస్టు ద్వారా విద్యార్థులను తనలాంటి విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తన జీవిత లక్ష్యమని అన్నారు తాను ఎంపీగా గెలిచిన తర్వాత ప్రతి గ్రామంలో ప్రతి శుభకార్యాలకు తాను ముందు ఉంటానని కానీ ఈ 30 రోజులపాటు నాకై కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు మీ దీవెనలే నా శ్రీరామరక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్,జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గుండ రంగారెడ్డి, ఎంపీటీసీ కావ్య దర్గయ్య,ఆలేటి సంతోష్ రెడ్డి, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య తదితరులు ఉన్నారు.

## సమానత్వ దినోత్సవంగా అంబేద్కర్ జయంతి

**: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సామజిక , ఆర్థిక ,సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు , సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో, స్థానిక పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , జిల్లా ఎస్ పి, సి .హెచ్ .రూపేష్ , స్థానిక సంస్థల అదనపు కల్లెక్టర్ చంద్ర శేఖర్ పుష్పాలంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ను , ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యాంగంగా తయారు చేయడానికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారని చెప్పారు. భారతదేశంలోని కొందరు 'సమానత్వ దినోత్సవం' గా కూడా పిలుస్తారనిఅన్నారు . డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం మనకందరికీ స్ఫూర్తి ధాయకమన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని అమె కోరారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు , సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## భావితరాలకు స్ఫూర్తి అంబేద్కర్

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆయా పార్టీల, సంఘాల, దళిత సంఘాల, అంబేద్కర్ ఉత్సవ కమిటీ, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నాయకులు అన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం సిద్దిపేటలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి వారు నివాళులు అర్పించారు. కలెక్టర్ ఆఫిస్ అడీషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించగా, నారాయణరావుపేటలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్, రూరల్ మండల పరిధిలోని రావురూకుల గ్రామంలో వలువాయి ఉషా కిరణ్ తో పాటు, సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

## కార్యకర్తల అభిప్రాయం మేరకు త్వరలో రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తాం

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రా నీ శ్రీనివాస్ గౌడ్

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : కార్యకర్తల అభిప్రాయం మేరకు త్వరలో రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తామని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు... కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రా నీ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు... ఆదివారం పెద్ద శంకరంపేట లోని ఆయన నివాసంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మరియు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ఆయా గ్రామాల నుండి వచ్చిన మాజీ సర్పంచ్ల ఎంపిటిసిల నాయకుల అభిప్రాయాలు సేకరించారు.. అందరి అభిప్రాయం మేరకు రాజకీయ భవిష్యత్తు నిమిత్తం త్వరలోనే సరైన నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పుల్కల్‌లో ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

పుల్కల్ మేజర్ న్యూస్,; మండల కేంద్రం అయిన పుల్కల్లో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం వారు మాట్లాడుతూ నానాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయడం వలన అనగారిన వర్గాల వారికి ఆర్థిక స్థోమత లేకుండా అవకాశాలు లేనివారికి రిజర్వేషన్ల రూపంలో ఎన్నో చట్టాల రూపంలో భారతదేశాన్ని ఒక దారిలో నడిపించిన మహానుభావుడు మన అంబేద్కర్ ప్రతి సంవత్సరం పండుగ వాతావరణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరగడం అన్ని పార్టీల నాయకులు గ్రామ ప్రజలు ముందుండి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషమని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు మరియు గ్రామ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బోయిని శ్రీనివాస్, మన్నే నర్సింలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె విట్టల్, కెవిపిఎస్ నాయకులు గడ్డం పోశయ్య, కోపరేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, మ్యాతరి శ్రీనివాస్, కాశి గారి మహేందర్, హనుమంతు, సాజిత్, పద్మారావు, సాయికుమార్, సతీష్, అడివయ్యా, తదితరులు పాల్గొన్నారు.



## మక్త లక్ష్మాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసే సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మక్తల్, లక్ష్మీపూర్ తాజా మాజీ సర్పంచ్ కవిత రమేష్ అంబేద్కర్ అధ్యక్షులు అనిల్ వార్డ్ మెంబర్ పల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్ చరణ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ సుదర్శన్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీను నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సీమన్ రాములు యువ నాయకులు ప్రవీణ్ బాల్ రాజ్ అనిల్ అబ్రహం భూమయ్య సాయిలు దుర్గయ్య గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## బాల్యం బతుకు నేర్పిస్తుంది

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్ : బాల్యం బ్రతుకు నేర్పిస్తుందని పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు అభిప్రాయం వెల్లడించారు. మండలపరిధిలోని పుల్లూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 – 95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ ఆదివారం గాడి చర్లపల్లి గ్రామ శివారుణ గల ఓ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారు పాఠశాలలో గడిపిన రోజులను స్మరించుకుంటూ ఆడుతూ పాడుతూ రోజంతా గడిపారు. వారి కి పాఠ్యాంశాలతో పాటు విద్యాబుద్దులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులను ఆత్మీయంగా పలకరించి శాలువా, జ్ఞాపకతో సత్కరించి గురువుల ఆశీర్వాదం పొందారు.



## కార్యకర్తలే పార్టీకి బలం

### జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ వెంకటరమణారెడ్డి



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాల్వంచ గ్రామ శివారులో నిర్వహించిన బిజెపి పార్టీ బూత్ స్థాయి సమావేశానికి రాష్ట్ర నాయకులు . జయరాబాద్ పార్లమెంట్ తాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పార్టీకి కార్యకర్తలే కర్త కర్మ క్రియ అన్నారు ప్రత్యేక గ్రామంలో బూత్ స్థాయి గ్రామస్థాయి అధ్యక్షులు గ్రామంలో ఉన్న బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు బిజెపి పార్టీకి బలం అన్నారు అదేవిధంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి ప్రతి నియోజకవర్గము నుండి 20 నుంచి 30 వేల మెజార్టీ ఇచ్చి బిజెపి పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ ని.గెలిపించాలని ఆయన అన్నారు కార్యకర్తలు 20 రోజులు కష్టపడి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామ స్థాయిలో ఉన్న అమ్మలకు అక్కలకు చెల్లెళ్లకు అర్థమయ్యేటట్లు చెప్పి జహీరాబాద్ అభ్యర్థి బీబీ పాటిల్ భారీ మెజార్టీతో గెలిపించాలని బూతు స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్. మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని నరేంద్ర మోడీ నాయకత్వంలో మాత్రమే అరికట్టవచ్చు అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలతో కాలం వెళ్ళగొట్టాడు ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసి వారి సొంత రాజకీయాల కోసం పార్టీలను కార్యకర్తలను మోసం చేస్తున్నాడని లక్ష్మణ్ అన్నారు కార్యకర్తలను మభ్య పెట్టే విధంగా నరేంద్ర మోడీ ఏమి చేయలేదు అని అబద్ధాలు చెబుతున్నాడు కేసీఆర్ గత 9 ఏళ్లలో .కేసీఆర్ వారి కుటుంబ పాలన జరిపారు ఇప్పుడు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఆయన అన్నాడు కానీ కెసిఆర్ మాటలు నమ్మొద్దు రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ నాయకత్వం లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్రానికి కావాల్సిన నిధులను దేశానికి కావాల్సిన అవసరాలు అన్ని ఆయన నాయకత్వంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతాయని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్. జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ వెంకటరమణారెడ్డి. పెద్దల గంగారెడ్డి. కుమారి అరుణ తార. గోదావరి అంజిరెడ్డి. అసెంబ్లీ ఇన్చార్జిలు మండలాల అధ్యక్షులు కార్యకర్తలు జహీరాబాద్ పార్లమెంట్ ఏడు నియోజకవర్గ ల అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు టేక్మాల్ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు

## పేటలో ఘనంగా సీతారాముల పల్లకి సేవ



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో సీతారాముల పల్లకి సేవ వైభవంగా నిర్వహిస్తున్నారు.. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో గరుడ వాహనంపై ఆదివారం సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉంచి భక్తులు భజనలు కీర్తనలు పాడుతూ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజరి కనకరాజు.. ఎంపీపీ జంగం శ్రీనివాస్.. గ్రామ పెద్దలు .. భక్తులు మురళి పంతులు . ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. దస్వంత్.. సీతారామారావు శ్రీహరి శ్రవణ్ కుమార్ వెంకటేశం సతీష్ గౌడ్ అధిక సంఖ్యలో యువకులు భక్తులు పాల్గొన్నారు..

## అంబేద్కర్‌కి ఘన నివాళి అర్పించినా జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆధ్యుడని బి అర్ ఎస్ నాయకులు కొలన్ బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపాలిటీలో అంబేద్కర్ కాలనీలో నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ కాలనీవాసులు కొలన్ బాల్ రెడ్డి కి ఘనంగా సన్మానించారు. అనంతరం కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల దళితుల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమ దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రాధాత భారత రాజ్యాంగం నిర్మాణంలో కీలక పాత్రధారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు .అంబేద్కర్ నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారతజాతి వ్యవస్థ నిర్మాణంలో



అంబేద్కర్ పాత్ర ఎనలేనిదని భారత రాజ్యాంగం ఎంతో గొప్పగా రాసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగేష్,అశోక్, అంబేద్కర్ కాలనీవాసులు, స్థానిక నాయకులు ,దళిత సంఘాల మహిళలు, దళిత సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిద్ధిపేట ఏసిపి మదు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : డాక్టర్ బి అర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం రోజున సి పీ ఆదేశానుసారం పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు.అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మి బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తో పాటు తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ జీవితం సదా ఆచరణీయం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం నేటి తరాలకు సదా ఆచరణీయమని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి, ప్రతి ఒక్కరికి సమానత్వం, సౌభ్రాతత్వం, రిజర్వేషన్లు అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్, భారతదేశ అస్తిత్వపు ప్రతీకగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్,



బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : బాబాసాహెబ్ డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం సిద్దిపేట పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్ పక్కన అంబేద్కర్ సర్కిల్ వద్ద జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆద్వర్యంలో జయంతి ఉత్సవాలలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి కవిత, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 16న కథల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానము

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సుగుణ సాహితి సమితి సిద్దిపేట వారు నిర్వహించిన ఉగాది బాలల కథల పోటీలో విజేతలుగా నిలిచిన 20 మంది విద్యార్థులకు నగదు బహుమతుల ప్రదానం 16 న సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మధ్యాహ్నం రెండున్నర గంటలకు జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జరుగుతుందని సుగుణ సాహితి సమితి కన్వీనర్ భైతి దుర్గయ్య ఆదివారం రోజున ఒక ప్రకటన లో తెలిపారు.బహుమతుల ప్రదానం తో పాటు విద్యార్థులు కథలు వ్రాసేలా ప్రోత్సహించిన 23 మంది ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం ఉంటుందని తెలిపారు. అనంతరం రచయిత దుర్గమ్ భైతి వ్రాసిన బాలల కథల సంపుటి నక్షత్రకోట పుస్తకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి,జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి సయ్యద్ షౌకత్ అలీ,ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు మర్పడగ చెన్నకృష్ణా రెడ్డి,బాల సాహితి వేత్త సంఘనభట్ల చిన రామ కిష్టయ్య,కవి ,రచయిత పర్కపెల్లి యాదగిరి,ప్రతిభ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దాతారు సూర్యప్రకాష్, కవి ఉపాధ్యాయులు వేల్పుల రాజు పాల్గొంటారని అన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : బాబాసాహెబ్ డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆద్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రచోదన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి కవిత మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన బీజేపీ శ్రేణులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:డా. బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ యువత అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు టీ.రవీందర్ రెడ్డి,అంకిత్,అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు నగేష్,శ్రీనివాస్ రెడ్డి నవీన్,రామ కృష్ణ రెడ్డి, వాసు, నాగేంద్ర,ఉమా,విజయలక్ష్మి, విజయమ్మమ్మ,ఇందు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీం బాల్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు చేసిన టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాడి సత్యనారాయణ

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో టిఆర్ఎస్ జిల్లా నాయకుడు దాడిగే సత్యనారాయణ ఆదివారం నాడు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామంలో పలు విధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి నినాదాలు అర్పించారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేని అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోచయ్య ఉరడి నరసింహులు దాడిగే రాజు దాడిగే శ్రీనివాస్ దాడిగా బాలయ్య శివయ్య మహేష్ ఉరడి లక్ష్మణ్ పట్నం దుర్గయ్య రాజేష్ అర్జున్ రాజేష్ మన్నే నర్సింలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తూప్రాన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ మామిళ్ల జ్యోతి కృష్ణ**

తూప్రాన్ మేజర్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,
ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహా గొప్ప నాయకుడని ఆయన చేసిన సేవలను అనేకమందికి ఉపయోగపడుతున్నాయని ఆ సేవలు మరువలేని తెలిపారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, నాయకులు కుమ్మరి రఘుపతి, సీనియర్ నాయకుడు నేత మహేందర్ రెడ్డి, సర్గాల నర్సింలు, నాగరాజు గౌడ్, అనిల్ కుమార్, అంబేద్కర్ సంఘం పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,



# తూప్రాన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ**

తూప్రాన్ మేజర్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహా గొప్ప నాయకుడని ఆయన చేసిన సేవలను అనేకమందికి ఉపయోగపడుతున్నాయని ఆ సేవలు మరువలేని తెలిపారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, నాయకులు కుమ్మరి రఘుపతి, సీనియర్ నాయకుడు నేత మహేందర్ రెడ్డి, సర్గాల



నర్సింలు, నాగరాజు గౌడ్, అనిల్ కుమార్, అంబేద్కర్ సంఘం పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# మతోన్మాద, అవకాశవాద పార్టీలను ఓడించాలి

మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : మతోన్మాద అవకాశవాద పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఓట్టెల సత్యనారాయణ అధ్యక్షతనగా ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన నిరుద్యోగం పేదరికం అకలి పెరిగిపోయాయని అంతేకాకుండా మతోన్మాద విధానాలు అనుసరిస్తూ ప్రజలను విడదీస్తూ దేశ లౌకిక తత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఓడించాలన్నారు. వెనకబడడానికి కారణమైన కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలు చేస్తూ ఎన్నికల్లో పోస్ట్ చేస్తుందన్నారు. నేడు జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న సిపిఎం అభ్యర్థి ఎండి




జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, పోతిరెడ్డి రాజు, మల్ల మొగిలి, తిగుళ్ల కనకయ్య, చొప్పరి కనక రాజు, రాజేందర్, కిష్టయ్య, కాశీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంబాద్ అంబేద్కర్ జయంతి వేడుకలు చేసిన టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాడిగే సత్యనారాయణ

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాడిగే సత్యనారాయణ ఆదివారం నాడు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామంలో పలు విధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి నినాదాలు అర్పించారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేని అని ఆ యన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోచయ్య ఉరడి నరసింహులు దాడిగే రాజు దాడిగే శ్రీనివాస్ దాడిగా బాలయ్య శివయ్య మహేష్ ఉరడి లక్ష్మణ్ పట్నం దుర్గయ్య రాజేష్ అర్జున్ రాజేష్ మన్నే నర్సింలు దాడిగే మహేందర్ ప్రణీత్ దాడి గే శీను దాడిగభాస్కర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి ఎంపీపీ రవీందర్ గౌడ్ పూలమాలలు వేసి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సమతా సైనిక సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ... భారతదేశానికి సుదీర్ఘ ప్రజాస్వామ్య వ్యవస్థను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లంపట్లలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని వల్లంపట్ల గ్రామంలో నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి తుమ్మలపల్లి నారాయణ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి మద్దూర్ ఎస్సై షేక్ యూనస్ అహ్మద్ అలీ తో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు. గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభసందర్భమని అన్నారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం వారి హక్కుల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ, మాజీ ఉపసర్పంచ్ మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

**మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**

**అంబేద్కర్ కి ఘన నివాళి అర్పించినా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపాలిటీలో రాజ్ గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల దళితుల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. అంబేద్కర్ నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారతజాతి వ్యవస్థ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ , స్థానిక నాయకులు జైపాల్ రెడ్డి , కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , చంద్రారెడ్డి , శ్రీలత , శేషికళ , చక్రపాణి , రాములు, ధర్మ రావు , వెంకటయ్య, శంకర్ , కళ్యాణ్ , శ్రీనివాస్ చారీ , శ్రీను , రామకృష్ణ , నిర్మలాయ , దిగంబర్ , రామ్ గోపాల్ , మూర్తి , అయూబ్ , శైలేష్ , నవీన్ , దళిత సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా

- ప్రజా సేవకుడిగా వొచ్చా
- 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి యువతకు మేలు చేస్తా
- ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి



తూప్రాన్; మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక దేవి ఫంక్షన్ హాల్లో ఆదివారం మెదక్ పార్లమెంటు కార్యకర్తల సమావేశంలో మెదక్ గడ్డ అంటేనే గులాబీ అడ్డ అని, మెదక్ గడ్డ మీద గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు.. తూప్రాన్ లో జరిగిన తూప్రాన్ పట్టణ, మండల, మనోహరబాద్ మండల మండల ఎమ్మెల్సీ డా వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లతో కలిసి మాట్లాడారు..గడా అధికారిగా, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గా ఇక్కడ పనిచేయడం జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి లో 50 ఏళ్ళు ముందుకు పోయిందన్నారు. మాయ మాటలు రావని, ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వొస్తున్నానన్నారు ..కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డే నాకు రాజకీయ జీవితం కూడా ఇవ్వాలని కోరారు మాజీ కలెక్టర్ గా ఉన్న నాకు మెదక్ ఎంపీ గా పార్లమెంటు లో అడుగు పెట్టె అవకాశం కల్పించాలన్నారు..రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామని ఆయన జయంతి సందర్భంగా నివాళి అర్పించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ..పరిపాలనా అనుభవం తో మీ సమస్యల పరిష్కారం కోసం సులువవుతుందన్నారు..కలెక్టర్ గా పనిచేసే సమయంలో నా దగ్గరికి వొచ్చే వాళ్లలో నా తోబుట్టువుల ను చూశానని, బాధ్యతతో పనిచేయడం జరిగిందన్నారు..

### ట్రస్టు ద్వారా..యువతకు అండగా...నిలుస్తా

నాకు డబ్బు మీద యావ లేదని, పేద ప్రజల సేవ మీదనే నా దృష్టి ఉందన్నారు..నేను చేసే సేవ నా తర్వాత కూడా 50 ఏళ్ళు నా పేరు నిలిచి ఉండేలా అన్నదే నా ధ్యేయం అన్నారు..మాది రాష్ట్రంలోనే అతిపెద్ద ఉమ్మడి కుటుంబమని, 30 మంది ఒక్క చోటనే ఉంటామని, ఒక్క దగ్గరే తింటామని తెలిపారు. ఎంపీ గానే కాకుండా..నా ఉమ్మడి కుటుంబ సభ్యుల సహకారంతో 100 కోట్ల తో ట్రస్ట్ ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటామన్నారు. యువతీ, యువకులకు కోచింగ్ కేంద్రాలు, వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి తర్వాత జాబ్ మేళా వేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. యువత చెడు దారిలో పడకుండా సరైన దారిలో నడిచేలా చూస్తామన్నారు..బీఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో మంది ఖరుడు గట్టిన కార్యకర్తలు పనిచేస్తున్నారని, ఎంతో పేదరికంతో ఉన్నారని వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నిరుపేదల కోసం 7 నియోజకవర్గంలలో ఫంక్షన్ హాళ్లు నిర్మించి కేవలం ఒక్క రూపాయి తో వారికి అందిస్తామన్నారు..నా మాట గా ఇంటింటికి చెప్పండి, వెంకట్రామరెడ్డి ట్రస్టు ఏర్పాటు చేసి ఆదుకుంటాడని,కారు గుర్తుకె ఓటు వేసి గెలిపించాలని తెలుపాలన్నారు,మీ ఆశీర్వాదంతో ఎంపీ గా గెలవడం ఖాయమన్నారు..

### వెంకట్రామరెడ్డి గెలుపు ఖాయం

ఎంపీ ఎన్నికల్లో మాజీ కలెక్టర్ పి వెంకట్రామరెడ్డి గెలుపు ఖాయమని ;ఎమ్మెల్సీ డా:వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, టీ ఎస్ ఎంఐడీసీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మాయా మాటలు చెప్పి మోసం చేసిన రఘునందన్ రావు ను చిత్తుగా ఓడించారని వారు కోరారు..స్వార్ధ పరులే పార్టీలు మారుతారని, ఖరుడు గట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలున్నారని వారికి అండగా నిలుస్తామన్నారు. మాజీ కలెక్టర్ గా వెంకట్రామరెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి లో కీలకపాత్ర పోషించారన్నారు..కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఎంపీపీ పురం నవనీత రవి, మాజీ ఏఎంసీ , రైతుబంధు చైర్మన్ లు మాదాసు శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు సతీష్ చారి, బాబుల్ రెడ్డి, మహేష్, మాజీ ఎంపీపీ గుమ్మడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆంజనేయులు మన్నే శ్రీనివాస్, నర్సింహారెడ్డి, చంద్రారెడ్డి, కిష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చక్రవర్తి, నాగరాజు, బురాన్, అహ్మద్, మహేందర్ రెడ్డి చిన్న సిందే చంద్రం, చంద్రారెడ్డి, సర్పంచులు గుంద్రే పల్లి సర్పంచ్ శ్రీలత రాజిరెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## అనగారిన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన వేగుచుక్క బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- ప్రజలందరికీ సమాన ఓటు హక్కు కల్పించారు.
- సమసమాజ స్థాపనే అంబేద్కర్ ధ్యేయం.
- మహనీయుల జీవిత చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలి.
- అన్యాయానికి, అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు.
- మహిళలకు సమాన అవకాశాలు కల్పించారు
- అంబేద్కర్ యువతకు నిజమైన స్ఫూర్తి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఆదివారం జిల్లా కలెక్టర్ సమావేశ హాలులో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాఎస్సి అభివృద్ధిశాఖ అధ్వర్యంలో కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ,పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేధావుల్లో ఒకరిగా పేరుగాంచి ఆర్థికంగా,సామాజికంగా ఎంతో వెనుకబడిన అనగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాడి తన మేధా సంపత్తితో తొలి భారత క్యాబినెట్లో న్యాయశాఖ మంత్రిగా సామాజిక న్యాయం కోసం అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అడుగు జాడల్లో సామాజిక అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని అన్నారు.మహనీయుల జీవిత చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలని, అంబేద్కర్ యువతకు మార్గదర్శనం అన్నారు. దేశ ప్రజలందరికి సమాన ఓటు హక్కు కల్పించారన్నారు.సమ సమాజ స్థాపన అంబేద్కర్ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఏ వో యునస్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,హాస్టల్ వార్డెన్ లు, విద్యార్థినీ విద్యార్థులు ,సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

- భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం
- కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుద్దాం



అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ, నర్రెగూడెం విలేజ్, శివాలయం క్రాస్ రోడ్డు, అమీన్పూర్ గ్రామంలో అంబేద్కర్ వాదులు సందీప్, బోయిని పెద్దులు, అమీన్ పూర్ శ్రీనివాస్, ఆశగారి లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి, బహుభాషా కోవిదుడు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, స్వాతంత్రోద్యమ నాయకుడు, ప్రముఖ సంఘసంస్కర్త, అణగారిన అట్టడుగు వర్గాల గొంతుక, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడి మహిళా హక్కుల కోసం తన కేంద్ర మంత్రి పదవినే వదులుకున్న గొప్ప మానవతావాది, ఆర్థికవేత్త మరియు విద్యావేత్త, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంతో దేశ ప్రజలంతా జీవనం సాగించాలని ఆకాంక్షించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడిందని, ప్రస్తుత కేంద్రప్రభుత్వం ప్రజలని ప్రాంతం,కులం,తెగల పేరు మీద విభజిస్తూ, ఆయా వర్గాల మీద దాడులు చేస్తూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తుందని , భారత సమాఖ్య ,లౌకిక స్ఫూర్తికి విరుద్ధంగా పాలన కొనసాగిస్తుందని, రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరమని దీనిని దేశ ప్రజలందరూ గుర్తించి వారి హక్కులను సాధించుకునేందుకు మరియు అంబేద్కర్ ఆశయాలను, ముందుకు తీసుకెళ్లే విధంగా దేశ పౌరులందరూ వ్యక్తిగతంగా చొరవ తీసుకోవాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి బేషరతుగా మద్దతు తెలిపాలని వారు ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మున్నా, విజయ్ నాయక్, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, పార్టీ ఉపాధ్యక్షులు మన్నే రవీందర్, ప్రధాన కార్యదర్శులు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, మాజీ వార్డ్ సభ్యులు పెద్దబానోళ్ళ ప్రకాష్, ఏనుగు గోపాల్ రెడ్డి, బోయిన పెద్దలు ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, సురేష్ నాయక్, సతీష్ ముదిరాజ్, చుక్కారెడ్డి, పెద్ద మల్లేష్ యాదవ్, భిక్షపతి, బిల్లీ శ్రీనివాస్ యాదవ్ , ఎల్వర్తి మల్లేష్ యాదవ్, కుంచం ఎల్లయ్య, పెన్నార్ శ్రీనివాస్, అప్పారావు, మస్తాన్ నాయుడు, క్రిష్ణ, ఉమా శంకర్, నరేష్, ఫణి, రాజశేఖర్ మరియు అంబేద్కర్ వాదులు, ఆయా కాలనీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ పట్టణంలోని నారాయణ ఏఈ మనవడు పవన్ గ్రామపంచాయతీ కార్యదర్శి గారి కుమారుని నామకరణ మహోత్సవంలో పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి యువత అధ్యక్షులు మచేందర్ నాయకులు మల్గొండ ప్రశాంత్ సాగర్ బంధుమిత్రులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 133వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం సదాశివపేట పట్టణ మరియు మండల అధ్యక్షులు గొంగ్లూర్ ప్రభు అధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పినట్లు అనగారిన కులాల వారికి ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, ఎంబీసీ మైనార్టీలకు రాజ్యాధికారం అనగా ఈ దేశ పార్లమెంట్లో అసెంబ్లీలో బహుజనులు వెళ్లినప్పుడే అంబేద్కర్ గారికి అసలైన నివాళి అన్నారు, అంబేద్కర్ గారు తెలిపినట్లు మన బహుజనులను కదిలిస్తూ,ఎడ్యుకేట్ ,ఆగిటేట్ , ఆర్గానిజ్ చేస్తూ ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ , బి ఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ , మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ , సదాశివపేట కౌన్సిలర్లు చౌదరి ప్రకాష్, శ్రీశైలం , ఉత్సవ కమిటీ సభ్యులు గొంగులూరు ప్రజిత్ కుమార్, నాగులపల్లి కుమార్, బీటి సునీల్ ,విజయ్, భరత్ వివిధ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సామాజిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు అధ్వర్యంలో ఆదివారం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి పట్నం సుభాష్ చోటు కంది కృష్ణ మణి లాజర్ అనిల్ గౌడ్ సుధాకర్ నితిన్ దిలీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దూల్మిట్టలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ ద్వారా దూల్మిట్ట మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి తాజా మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు. అందరికీ సమాన హక్కులు కల్పించాలని రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి రాజ్యాంగ హక్కులను కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఆ స్ఫూర్తితో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మాజీ ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారుల ఇండ్లలో సోదాలు

మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి లింగాపూర్ గ్రామాలలో సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు ప్రభుత్వ అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారులు వడ్డీ వ్యాపారం చేస్తున్న ఇండ్లలో మద్దూర్ పోలీసులు ఆదివారం సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూర్ ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ మాట్లాడుతూ బైరాన్ పల్లి జంగిటి మనోజ్ అనే వ్యక్తి ఇంట్లో అప్పు పత్రాలతో కూడిన ఓ డైరీ ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అలాగే బైరాన్ పల్లి గ్రామానికి చెందిన జగ్గం రామస్వామి ఇంట్లో సోదాలు నిర్వహించగా 11 బీర్ బాటిళ్లు లభ్యమైనట్లు తెలిపారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు మద్దూర్ ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కమలాకర్ యాదవ్

మద్దూర్/మేజర్ న్యూస్ : అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినట్లు అయన విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూర్ దూల్మిట్ట మండలాలతో పాటు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను అభివృద్ధి పనులపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మండలాలతో పాటు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వివరించినట్లు తెలిపారు. నేడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని రేవంత్ రెడ్డి తో చెప్పినట్లు వారు తెలిపారు.



# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మెదక్ ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి రమాదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్గా పనిచేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భారతీయులు సార్వజనీన వయోజన ఓటుహక్కును పొందటం లో కీలక పాత్ర పోషించినారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ నారాయణఖేడ్ పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనదేశంలోని బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి 18 సంవత్సరాలనిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించి ఈ దేశ రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షట్కర్ మాజీ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీద్ మాజీ ఎంపిటిసి ముజామిల్ పట్టణ అధ్యక్షులు నగేష్ సేట్ నాయకులు ప్రభాకర్ సంగప్ప అంబదాస్ రమేష్ మల్లేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:డా. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి. వేణు పాల్ రెడ్డి. . ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ కౌన్సిలర్ వి. వేణు పాల్ రెడ్డి మాట్లాడుతూ యువత అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు,,అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు నగేష్, నాగేంద్ర,ఉమా,విజయలక్ష్మి, విజయమ్మమ్మ,ఇందు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పండించిన ధాన్యాన్నికి గిట్టుబాటు ధర

## ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిలా నిలిచేలా కొనుగోలు కేంద్రాలు.





మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; రైతులు అహర్నిశలు కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిలా నిలిచేలా కొనుగోలు కేంద్రం అధికారులు, మండల అగ్రికల్చర్ అధికారులు, మిల్లర్ల సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా రాహుల్ రాజ్ అన్నారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచవరం ప్యాక్స్ కొనుగోలు కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 410 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని
గ్రేడ్ ఏ రకానికి రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183. మద్దతు ధర నిర్ణయించినట్లు చెప్పారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు.కొనుగోలు కేంద్రం లో బుక్స్ నిర్వహణ, తేమ శాతం చూడటం , గన్నిస్ బ్యాగులు, ధాన్యం కేంద్రాల్లో ఉండాలిసిన వసతుల పైన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలను ఇచ్చారు.అలాగే ధాన్యం తెచ్చే రైతులు పాటించాలిసిన అంశాల పైన అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు కనీస మద్దతు ధరకే కొనుగోలు చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసి, రవాణాలో ఇబ్బందులు కలుగకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రైతులకు భరోసా కల్పిస్తూ క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అధికారులు కొనుగోలు కేంద్రాల సమస్యల సమాచారాన్ని వాట్సాప్ ద్వారా తెలుసుకొని చర్యలు చేపడుతున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి తేమశాతం చూసిన తర్వాత రవాణా సౌకర్యం ద్వారా మిల్లర్లకు పంపినప్పుడు అటువంటి ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. తేమ శాతం కరెక్ట్ గా ఉన్న ధాన్యానికి తరగు తీసేయకుండా కొనాలని, రైతులు పండించిన దాన్యం విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రం విషయంలో మిల్లర్ల విషయంలో, రవాణా పరమైన విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రైతులను వెన్ను తట్టి ప్రోత్సహిస్తు వారు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కోసం అనేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతుందని, మిల్లర్లు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి కరుణ, సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు



మిరుదొడ్డి , మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలలో భాగంగా లింగుపల్లి, మిరుదొడ్డి గ్రామాలకు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు యువత పెద్ద ఎత్తున పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సంఘం నాయకులు అక్క స్వామి, మద్దెల సుదర్శన్, మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ద్వారానే దేశంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, సమానత్వం, జీవిస్తున్నారని అన్నారు. దళిత బహుజనులు కలిసిమెలిసి ఉండడం ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ మాట నిజమైందని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడంలో యువత పాత్ర పెద్దదని దేశానికే దిక్సూచులు యువతని తెలిపారు. నేడు భారత రాజ్యాంగం రచన ఆయనతో సాధ్యమైందన్నారు. పురుషులతో ల సమానత్వం వాటితో పాటు ఓటు హక్కును కల్పించిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు అల్లిబిల్లి కుమార్, దార స్వామి, పెద్ద లింగన్న గారి కిరణ్, ర్యాకం కిరణ్, మద్దెల మహేష్,నక్క సాయి, పోదేటి నర్సింలు, రాజు, కిరణ్, మహేష్, మల్లయ్య, చందు, అనిల్, భాస్కర్ , లక్ష్మణ్ బాలకిషన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

## –జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



.బెజ్జంకి,సూర్యన్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు,విశ్రాంతి తీసుకునేందుకు నీడ,వసతులు కల్పించాలని,వసతుల కల్పనలో నిర్వాహకులు అలసత్వం వహించొద్దని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు.ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ.రైతులను ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు కనీస మద్దతు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,నూతన ఐరిష్ విధానాన్ని ఉపయోగించి ధాన్యాన్ని విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రానికి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుందని,అన్ని వసతులు కల్పించారా..?అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,కేంద్రాల్లో తరుగు,తేమ శాతం పేరిట కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం రైతులని ఇబ్బంది పెట్టొద్దని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు. కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని.హమాలీలు,రైతుల కోసం తాగునీరు,విశ్రాంతి తీసుకునేందుకు నీడ వసతి కల్పించాలన్నారు.వర్షం వస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నిసంచులు అందించాలని అధికారులకు సూచించారు. రైతులు సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, మార్కెటింగ్ డీపీఎం కరుణాకర్,పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వెంకటయ్య,సూపర్ వైజర్ గంగారాం,ఐకేపి సీసీ సారయ్య, వీవోఏలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోల్కంపల్లి యాదగిరి సేవలు మరువలేనివి

## నివాళి అర్పించిన పలువురు నాయకులు



కొండపాక మేజర్ న్యూస్ : ప్రజా సేవకుడిగా, ఎంపీటీసీ గా చివరి శ్వాస వరకు పనిచేసిన కుకునూర్ పల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు పోల్కంపల్లి యాదగిరి సేవలు మరువలేమని ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పలువురు నాయకులు పేర్కొన్నారు.. కుకునూర్ పల్లి లో ఏర్పాటు చేసిన యాదగిరి సంతాప సభలో ఎమ్మెల్సీ డా; వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లతో కలిసి నివాళి అర్పించారు.. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.. ఈసందర్భంగా ఆయన కోడలు,, మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ ఏర్పాటు చేసిన విగ్రహానికి నివాళి అర్పించారు.. ఆయన జ్ఞాపకంగా విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దుర్గయ్య కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారావు పలు మండలాల నేతలు మాజీ సర్పంచులు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో రక్తదాన శిబిరం



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నగరంలోని నీలోఫర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది. దళిత సంఘాల నాయకులు, యువకులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



కోహెడ మేజర్ న్యూస్ :జిల్లాలోని మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాం లో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రం.కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రం.చిన్నకోడూరు మండలంలోని పెద్దకోడూరు గ్రామంలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులతో మాట్లాడారు. అకాల వర్షాల బారిన పడకుండా పంటను కోసిన తర్వాత సెంటర్లలో నానకుండా టార్పాలిన్ కవర్లు, రైతులు గవర్నమెంట్ నిర్ణయించిన ప్రకారం తేమశాతం రాగానే వెంటనే లారీలలో ఎక్కించాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు.అన్ని సెంటర్లలో సరిపడినన్ని గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమశాతం కొలిచే యంత్రాలు, వరి తాలు తీసే యంత్రాలు, బరువు తుకే యంత్రాలు ప్రతిది సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.ప్రతి సెంటర్లో రంజన్లతో కూడిన తాగునీటి సౌకర్యం, వర్షాలకు ధాన్యం తడవకుండా సరిపడినన్ని టార్పాలిన్ కవర్లు తప్పనిసరిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచేలా చూసుకోవాలి.కేంద్ర ఇన్చార్జి అధికారులతో మాట్లాడారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం టాబ్ ఎంట్రీ, రికార్డులను ట్రక్ షీట్లను పరిశీలించారు.రైతులను గుర్తించేందుకు వీలుగా ఐరిస్ స్కానర్ విధానం గురించి కేంద్ర ఇన్చార్జిలకు మరియు సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలి. హమాలీలు ఎల్లప్పుడూ కొనుగోలు కేంద్రాల్లో ఉండి ధాన్యాన్ని వెంట వెంటనే లోడ్ చేయాలి.రైతులకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన వారంలోపే తప్పనిసరిగా డబ్బులు ఖాతాల్లో జమవుతుందని తెలియజేశారు.వరి కోను గోలు కేంద్రాల్లోని నేరుగా ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల ఎక్కువ సమయం పడుతుంది వ్యవసాయ క్షేత్రాలలో ఆరబెట్టి తీసుకొస్తే వెంటనే కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని సూచించారు.రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలలో చివరి గింజ వరకు విజయవంతంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట పిడి డిఆర్డిఏ జయదేవ్ ఆర్య, అడిషనల్ డిఆర్డిఏ మదు, ఏపిఎంలు, ఆయా కేంద్రలా ఇన్చార్జులు, బీఓఎ, సిసిలు తదితరులు హాజరయ్యారు.

# సమస్యలు తెలుసుకునేందుకే మార్నింగ్ వాక్

## –మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ



బెజ్జంకి,సూర్యన్యూస్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఉదయపు నడక కార్యక్రమం చేపట్టినట్లు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఉదయపు నడకలో భాగంగా గ్రామస్తులతో కలిసి నడుస్తూ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి చెందిన దానబోయిన మల్లయ్య ఇటీవల ప్రమాదానికి గురవ్వగా ఆయనను ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం బెజ్జంకి క్రాసింగ్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ అద్దూరి శివారెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,యువజన రాష్ట్ర కార్యదర్శి పులి కృష్ణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,నాయకులు జెల్ల ప్రభాకర్,మిట్టపల్లి చెన్నారెడ్డి, చెప్యాలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సంక్షేమమే ఏఐటీయూసీ లక్ష్యం

## –ఏఐటీయూసీలో చేరిన 50మంది కార్మికులు –ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: హమాలీ కార్మికుల సంక్షమమే లక్ష్యంగా ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహిస్తున్నందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో సీఐటీయూ కార్మిక సంఘం లో పనిచేస్తున్న 50మంది హమాలీ కార్మికులు ఆయన ఆధ్వర్యంలో ఏఐటీయూసీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపి సెంటర్ లలో పని చేస్తున్న హమాలీ కార్మికులకు ప్రభుత్వపరమైన గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వారికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదవశత్తు ఏదైనా జరిగితే ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు యాదయ్య, కార్యదర్శి రేనయ్య, హమాలి కార్మికులు కనుకయ్య, ఎల్లం, రాజయ్య, లక్ష్మణ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక సమానత్వానికై పోరాడదాం.. రాజ్యాగాన్ని పరిరక్షించుకుందాం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత ,దేశంలో అన్ని వివక్షులకు వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకుడు ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. నేడు భారత రాజ్యాంగ నిర్మాత డా?? బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలైన సామాజిక, రాజకీయ సమానత్వము, ఆర్థిక సమానత్వము నేటికీ సమాజములో కరువైందని అన్నారు. ఈ రోజు రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రాజ్యాగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సీఐటీయూ రాజ్యాంగ పరిరక్షణకు, సామాజిక న్యాయం, ఆర్థిక, రాజకీయ సమానత్వము కొరకు పోరాడుతోందని దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఉద్యమాలు నిర్వహిస్తోదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అనిల్ ,మల్లేశం, శ్రీకాంత్ మహేష్ ప్రభు శ్రీశైలం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నాడు యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూజాకార్యక్రమాలు నిర్వహించి, పిల్లలు, పెద్దలు,యువకులు పూలమాలలు వేసి 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పెద్దలు యువకులు పాల్గొని మాట్లాడుతూ మేధావి విద్యావేత్త రచయిత బహుముఖ ప్రజ్ఞశాలి రాజ్యాంగ నిపుణులు దళిత బహుజన బాంధవుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు యువత అంబేద్కర్ గారి స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు ఈయొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, వరం ఉపాధ్యక్షుడు తుకారం, మల్లేశం మరియు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు